



రైలు సికింద్రాబాదు స్టేషన్ చేరింది. రైల్లోంచి ప్లాట్‌ఫారంమీద అడుగువేసిన రాధిక. ఒకసారి అంతా కలయ జూసింది ఆత్రంగా. కాని అనుకున్న వ్యక్తి అగుపించకపోయేసరికి పూర్తి ఆశాభంగం కలిగింది. కోపంకూడా వచ్చింది.

'ఇదేం మనిషి! రిసీవ్‌చేసుకొందుకు వస్తానని వ్రాసి రాకపోవటానికి కారణం ఏమిటి? అసలే క్రొత్తవూరు. ఎలా యిప్పుడూ...' అనుకొని చేసేది లేక మరొకసారి అంతా కలయజూసి సూట్‌కేసు పోర్టర్ చేతికిచ్చి బైటకు నడిచింది. అక్కడనుంచి మరొక్కసారి చూసుకుని టాక్సీని కేకవేయబోయింది రాధిక.

ఇంతలో 'ఏమండీ! మీపేరు రాధిక కదూ!' అంటూ వినిపించగా ప్రక్కకు చూసింది. ఆశ్చర్యంగా.

టెరిలిన్ ఫుల్‌సూట్‌లో ఒక యువకుడు కనుపించాడు. అతనికి సుమారు ఇరవై ఐదేండ్లు ఉంటాయి. కొంచెం చామనఛాయ. వుంగరాలు తిరిగినున్నగా దువ్వబడిన క్రాఫు. ఎవరా అనుకొందిమనసులో. ఎప్పుడూ చూసినట్లు గుర్తులేదు. ఇతనికి తన పేరెలా తెలుసు. ఒకవేళ బావ పంపలేదు కదా! తనకోపం.

'అవును...' అని [illegible] చూసింది.

'నా పేరు శేఖర్. మీబావ మధు నా స్నేహితుడు. ఆఫీసు పనివల్ల తను రాలేక, మిమ్మల్ని రిసీవ్ చేసుకొందుకు నన్ను పంపాడు. రండి నాకార్లో పోదాం...' అంటూ కారు వేపు దారితీసాడు. మౌనంగా అతనిని అనుసరించి కారువెనక సీట్లో కూర్చుంది. కారు ముందుకు దూసుకుపోయింది.

బావమీద భలేకోపం వచ్చింది రాధికకు. తను రాకపోతే కనీసం అక్కయ్యనన్నా పంపకూడదు. తన్ని రిసీవ్ చేసుకొందుకు ఎవరో స్నేహితుణ్ణి పంపుతాడా. ఏం—ఆమాత్రం తను రాలేదూ! తనకు సాధ్యంకాదా. ఎంత క్రొత్తవూరయినా, ఎంత పెద్ద పట్టణమైనా అడ్రసు ప్రకారం యింటిని కనుక్కోలేనంత చిన్నపిల్లకాదుగా తను. మనస్సుకు కొంచెం బాధనిపించింది.

పోర్టికోలో కారాగిన చప్పుడు విని బయటకు వచ్చింది సరోజ. కారుదగ్గరకు నడిచి చెల్లెలిని కౌగలించుకొంది. 'ఎన్నాళ్ళకు చూశానే నిన్ను' అంది. అక్క చేతిని మృదువుగా నొక్కి నవ్వింది రాధిక.

'నేను వెళ్తాను! వదినా! సాయంత్రం అగుపిస్తా...' అంటూ కారు తలుపు తీసాడు శేఖర్.

'కాఫీ తీసుకొని పోదువుగాని వుండు శేఖర్' అంది సరోజ.

'వద్దులే వదినా! సాయంత్రం వస్తాగా...' అంటూ కారు స్టార్టుచేసి వెళ్ళిపోయాడు శేఖర్. ఒకసారి రాధికవంక వోరగా చూసి.

వెళ్తున్న కారువంక ఒకసారి తిలకించి అక్కతో లోనికి అడుగులువేసింది రాధిక.

'ప్రయాణ మదీ బాగా జరిగిందా...' అంది సరోజ.

'ఆ...'

'అమ్మా—నాన్నా కులాసాగా వున్నారా?'

'ఊఁ!...'

'పరీక్షలు బాగా వ్రాసావా?'

'ఆఁ...'

'ఏమిటే – ఆ—ఊఁలు! ఎందుకంత పరధ్యానం...'

'బావ రాకపోతే కనీసం నీవన్నా స్టేషనుకి రాకూడదా...'

'ఓహో! అందుకా యీ పరధ్యానం-మరే

మిటో అనుకున్నా. అయినాయిప్పుడేమయింది బావ వద్దామనుకునే ప్రయాణ మయ్యారు. కాని ఆఫీసు ఫోనువచ్చి వాళ్ళఆఫీసరు తొందరగా రమ్మన్నాడని చెప్పాను. ఇంకేం చేస్తారు. శేఖర్‌కు ఫోనుచేసి నిన్ను రిసీవుచేసుకొమ్మని చెప్పాడు. ఇక నేనంటావా, నాకు వొంట్లో కొంచెం బాగాలేదు. నాలుగు రోజులనుండి జ్వరం. తగ్గిందనుకో. అయినా నీరసంగానే వుంది యింకా. అందుకనే శేఖర్‌ని పంపాల్సి వచ్చింది. అతను పరాయివాడేం కాదు. మనవాడే. మీబావకు ప్రాణస్నేహితుడు. చుట్టరికం గూడా వుందిలే' అంది తలెగరేస్తూ...

'అయినా ఎవరో నాకు ముక్కూ—మొహం ఎరగని క్రొత్త వ్యక్తిని పంపటమేమిటి? ఎంత బాధపడ్డానో—తెలుసా?'

'ఎందుకు—అతను నిన్నేం ఎత్తుకు పోలేదుగా...'

'ఇంకా నయం—ఫరవాలేదు అసలా...'

'ఎత్తుకుపోయినా వరుసయినవాడేగా...' అంది నవ్వుతూ సరోజ. ఎందుకో సంభాషణ ఎబ్బెట్టుగా తోచింది రాధికకు. మరొక ప్రసంగమేం చేయకుండా స్నానాల గదివేపు నడిచింది. స్నానం ముగించి డ్రస్ చేసుకొని వచ్చేసరికి మధుమూర్తి వచ్చాడు. నవ్వుతూ 'ఏం రాధీ! బాగున్నావా?'

'బాగానే వున్నాను బావా!' అంది మాటిగా మధుమూర్తివంక చూస్తూ.

'స్టేషనుకు రాలేదని కోపమయితే రాలేదు గదా...'

'ఎందుకుబావా కోపం. నాకేంరాలేదు...'

'అంతా అబద్ధమండీ మీరు రాలేదని ఎన్నిసార్లు అనుకుందో. మీరు రాకపోతే నేనన్నా రాకూడదా—శేఖర్ని ఎందుకు పంపారు అంది. నేను సమాధాన పరచాననుకోండి...'

'అర్జంటుపనివల్ల వెంటనే వెళ్ళాల్సి వచ్చింది. అందుకనే శేఖర్ని పంపాను. మరేమనుకోకు...ఇంతకీ పరీక్షలెలా వ్రాసావు...' అనడిగాడు.

'బాగానే వ్రాసాను—బావా!'

'ఏ క్లాసు...'

'మొదటిది రావచ్చు'...

'తరువాత...'

'మెడిసన్ చదవా లనుకొంటున్నాను.'

'ఇదేమిటే యింతకుముందు చదవనన్నావుగా?' అంది చెల్లెలివంక ఆశ్చర్యంగా చూస్తూ.

'ఎందుకోయిప్పుడు చదవాలని పిస్తోంది...'

'పి.యు.సి. పాసయినపుడే చేరాల్సింది. మేమంతా చెపుతున్నా విన్నావుకావు, అప్పుడే చేరినట్లుంటే హాయిగా యీపాటికి నాలుగవ సంవత్సరంలో వుండేదానివి. అనవసరంగా మూడుసంవత్సరాలు వృధాచేశావు...'

'అప్పట్లో ఎందుకో చదవాలనిపించలేదు. కానీ యీ మధ్యే చదవాలన్న వుత్సాహం కలిగింది. బావా నాకు సీటుదొరకనివ్వు...'

'నాన్నగారేమంటారో, అమ్మ వొప్పుకొంటుందో లేదో—అసలే చదువు విషయంలో గొడవ జాస్తి...'

'మీవాళ్ళ గురించి బెంగపడకు—రాధ! నే చెప్తాలే' అన్నాడు మధు రాధికవేపు చూస్తూ.

'అబ్బో! మాయింట్లో మీకు పెద్ద హోల్డ్ వున్నట్లు భరోసా యిస్తున్నారు. అమ్మ సంగతి మీకు తెలీదు. దీని



# నిన్నే ప్రేమించా...

బి.ఎస్సీ. చదువుకే ఎంతో రాద్ధాంతం జరిగింది. దీని సత్ఫలితంతో నేనూ, నాన్న పాదిస్తే వూరుకొందిగాని అసలు కే మాత్రం ఇష్టంలేదు. ఆ మూడుముళ్ళు వేసి వాళ్ళాగే ఓ అయ్యచేతిలో పెట్టి యుండవలసిందని రోజూ పోరుతుండేది. కాని నాన్నకు దీన్ని చదివించాలనే వుండేది. చదివిస్తారు కూడా. ఇప్పుడు దీన్ని మెడిసన్‌లో చేర్పటానికి గూడా వెనుదీయరు—అమ్మ సంగతలా వున్నా నాకంతేసి చదువు అబ్బలేదు గాని—ఇది మొదటినుంచీ చదివేది. కాకపోయినా యింకెవరున్నారు చదవడానికి. అయితే యిప్పుడు మా అమ్మ ఏమంటుందో.'

'సరేలే అప్పటి మాట అప్పుడు చూసుకోవచ్చు. యిప్పుడు ఎందుకీ ఆలోచనలన్నీ. లక్ష్మీ! మీవాళ్ళు వద్దన్నా నిన్ను నేను మెడిసన్‌లో చేర్పుతాము. భయపడకు...' అన్నాడు మధుమూర్తి.

అరువాత ముగ్గురూ డయినింగ్‌రూమ్ వేపు నడిచారు. ప్రయాణపు బడలికవల్ల భోంచేసిన వెంటనే నిద్రపోయింది రాధిక.

సాయంత్రం శేఖర్ వచ్చి అందరినీ తన ఇంటికి తీసుకుపోయాడు. పరిచయాలయిన తరువాత ఏవో కబుర్లతో, నవ్వులతో కాలం గడిపారు. అయితే శేఖర్, రాధిక ఆ కబుర్లలో పూర్తిగా పాల్గొనలేకపోయారు. శేఖర్ కేవలం రాధిక వంక చూస్తూ వుండిపోయాడు. రాధిక తన ఆలోచనల్లో వుండిపోయింది మౌనంగా. మధ్యలో ఎవరైనా పలకరించినా కేవలం 'ఆ'—'ఊ'లతోనే సమాధానం చెప్పేదిగాని మరే విధమైన మార్పులేదు. క్రొత్తమోతే అని అందరూ సరిపెట్టుకొన్నారు.

అందరి దగ్గర సెలవుతీసుకొని యింటికి వచ్చిన తరువాత, ఆ రాత్రి అక్క దగ్గరున్నా తానే వద్దన్న సోషాని, అక్కయ్యని, బావని కావాల్సిపెట్టింది. సంభాషణ మళ్ళీ రాధిక మెడిసన్ చదవడం విషయానికి పోయింది.

'నీ మెడికల్ కాలేజీకి అప్లయి చేయాలనుకొంటున్నావు—రాధా!' అడిగాడు మధు.

'గుంటూరు మెడికల్ కాలేజి అయితే దగ్గరగా వుంటుందిగా బావా! దానికే అప్లికేషన్ పెడతాను...'

'అయితే చక్కగా చదువుతావన్నమాట...!'

'చదవాలని అనుకుంటున్నా—కాని ఇంకా తెలీదుగా.'

'నువ్వనుకోవటమూ—కాకపోవటమూనా! నీ పట్టుదల నాకు తెలుసులే...'

'బావా! అయితే పరిస్థితులు అనుకూలించవద్దూ!'

'పరిస్థితులను మనకు అనుకూలంగా తెచ్చుకుంటేసరి. కానిదంటూ ఏముంటుంది. అంతా నీ మనోబలం మీద ఆధారపడి వుంటుంది. అయినా రచయిత్రివి—అవన్నీ తెలియవూ.'

'.........'

'నిజంగా సంతోషంగా వుంది నాకు. నిన్ను ఎలా అభినందించాలో తోచటం లేదు. చాలా చక్కని ప్రొఫెషన్ని ఎంచుకొన్నావు... డాక్టరుగా బీదసాదలకు తగిన రీతి ఉచిత వైద్యం చేయవచ్చు...అంటే దేశసేవ చేస్తున్నా వన్నమాటే...'

'డాక్టర్లయితే రోగుల సేవలతో ఆనందం, తృప్తి కాకుండా, కొంతవరకు నా మనస్సుకు శాంతి లభిస్తుంది...'

మధు—సరోజ ఒక్కసారిగా ఆశ్చర్యంగా మాటలేనా రాధిక వంక చూశారు—ఆ మాటలతో. అయితే రాధిక ముఖమందు ఏవిధమైన భావాలు ప్రస్ఫుటం కాలేదు. ఆమె అలా ఎందుకన్నదో, ఆమెకు ఎందువల్ల మనశ్శాంతి లేకపోయిందో ఎంత ఆలోచించినా ఇద్దరికీ అర్థం కాలేదు. ఇద్దరూ ప్రశ్నార్థకంగా చూసుకున్నారు. కాని ఎందుకో అడగలేకపోయారు. ఆ తరువాత సంభాషణ అంతగా సాగలేదు. భోజనం ముగించి ఎవరి ప్రక్కలపై వారు చేరుకొన్నారు.

మెత్తటి పరుపుపై పడుకొన్న రాధకు ఏదో తెలియనిబాధ, అర్థంకాని ఆవేదనా చుట్టుముట్టాయి. మరోప్రక్క అపరిమితమైన ఆనందం, ఏదో తృప్తి కలిగాయి. అంతలోనే ఆవేశం—మళ్ళీ నిర్వేదం ఎందుకో మోదం—వెంటనే ఖేదం ఆమెను క్షణం నిలవనీయకుండా చేశాయి...

ప్రక్కమీదనుండి లేచి కిటికీదగ్గర నిలబడింది. బయట పండువెన్నెల పిండారబోసినట్లుంది. మందంగా చలిగాలి వీస్తోంది... శరీరం పులకరిస్తోంది. మెల్లగా ఆమె మనస్సు గతంలోకి జారిపోయింది.

సరిగ్గా సంవత్సరం క్రితం అక్కయ్యను చూడడానికి మధుమూర్తి వచ్చాడు. తమకూ మధుకూ ఏదో దూరపుచుట్టరికం కూడా వుందని నాన్న చెప్పారు. అప్పుడు తను బి.యస్సీ రెండోసంవత్సరం చదువుతోంది. మధు ఇంజనీరుగా పనిచేస్తున్నాడు.

అమ్మకు మొదటినుంచీ ఆడపిల్లల చదువులమీద ఎప్పుడూ సదభిప్రాయం లేదు. 'ఎంత చదివినా ఆడది వంటయింట్లో వుండేలు కావల్సిందేగా. ఎందుకొచ్చిన చదువులు, పేజీ దండగ కాకపోతే. ఉద్యోగాలు చేస్తుందా, ఊళ్ళేలుతుందా—' అని ఎప్పుడూ అనేది. అందువల్ల అక్కయ్య ఏదో వానకాలపు చదువే పూర్తిచేసింది.

తన చదువు విషయంలో కూడా అమ్మ స్కూలుఫైనల్ వరకూ వూరుకుందిగానీ, తరువాత అడ్డుపుల్ల వేసింది. కాని తనకు చదువులో వున్న ఉత్సాహాన్ని చూసి నాన్న తనని కాలేజీలో చేర్చారు ఎలాగో అమ్మకు నచ్చచెప్పి. అప్పటికీ అమ్మ గొణుగుతూనే వుండేది... కాని నాన్న తన్నే సమర్థిస్తుండేవాడు.

నాన్నగారి ప్రోత్సాహంతో తను పి.యు.సి. మొదటి తరగతిలో పాసయింది. నాన్న మెడిసన్ చదవమన్నాడు. కాని అప్పట్లో ఎందుకో ఆ చదువుమీద సదభిప్రాయంలేదు తనకు. ఎప్పుడూ నిద్రాహారాలైనా చూసుకోకుండా రోగుల—రోగాలతో చిక్కుకొని తగువిధమైన విశ్రాంతి తీసుకోలేక, కనీసపు శాంతిని కూడా లేకుండా చేసుకోవటానికి మనస్సు అంగీకరించలా. అప్పట్లో కేవలం డిగ్రీ సంపాదించుకోవాలన్న కోరికతప్ప మరే పెద్ద చదువులు చదవాలన్న ఆలోచనే లేదు. నాన్న చాలాసార్లు చెప్పుకొన్నాడు. కాని తనేమీ బాధపడలేదు.

స్కూలుఫైనల్ చదువుతున్నప్పుడు తను చిన్న రచయిత్రిగా పేరు పొందింది. సహజమైన సంఘటనలను—ప్రేమలనూ తీసుకొని కథలు వ్రాసేది. అయితే తన కథలన్నీ దుఃఖాంతాలే. సుఖాంతం చేయాలని తను ప్రయత్నించేదేకాదు. కాని అక్కయ్యకు యిష్టముండేదికాదు. సుఖాంతాలు చేయాలని మరీ—మరీ కోరేది. తను వినేదికాదు. అప్పుడప్పుడు తనతో అక్కయ్య పోట్లాడినా తన పంతంతో అక్కయ్యను కొట్టి పారేసేది.

ఆనాడు మధు కూడా అక్కయ్యలాంటి సంభాషణే చేశాడు. పెళ్ళిచూపుల తరువాత మధుమూర్తికి తమ ఇల్లంతా చూపించింది. తన గది షెల్ఫ్ నిండా సాహిత్య

కూర్చున్న తన అభిలాషను మెచ్చుకుంటూ, టేబిల్ పైన వివిధ వాక్యాలతో నున్న ఒక కథను చూశాడు...దాన్ని తీసి తన వంక చూసి చదివాడు. ఒక అరగంట వరకు ఆ గదిలో తామిద్దరం వున్న సంగతి మరిచిపోయాడు. చదవటం పూర్తిచేసి తనవంక తిరిగిన మధుమూర్తి ముఖం బాధతో నిలుముకున్నట్లు తన కనిపించింది.

'ఈ కథ మీరు వ్రాసిందేనా?'

'అవును...'

'మీకు ట్రాజెడీలు అంటే ఇష్టమా?...'

'అలా వ్రాయటం నా అభిరుచి...'

'ఇంతవరకు సుఖాంతాలు వ్రాయలేదా?'

'లేదు....'

'ఎందుకు మీకు దుఃఖాంతాలంటే అంత ఇష్టం—అభిమానం...'

'ఏం మీకు నచ్చవా...'

'దుఃఖం అంటేనే నేను భరించలేను. అలా వుండటం, చూడటం నేను సహించలేను. నాకు ఇష్టముండదు.'

'అయితే ఇద్దరు బాగా సరిపోయారు.' అర్థంకానట్లు చూశాడు.

'మా అక్కయ్యకూ నచ్చవులెండి...' నవ్వాడు.

'ట్రాజెడీ అంటే మీ అభిప్రాయం?' ఇదేం ప్రశ్న! అన్నడిగాడేమిటి. ఏ విధమైన అభిప్రాయం లేందే తనలా వ్రాస్తుంది.

'గుండె కరిగించి, పాఠకుల మనస్సులను హత్తుకుపోయి, బాధ కలిగి, నేత్రాలపై బాష్ప — పూర్ణ ధార కలిగించేవే ట్రాజెడీలు...'

'అలా వ్రాసినందువల్ల మీకేవిధమైన ఆనందం కలుగుతుందా?'

'ఆనందం అనే మాటకు తావేలేదు. అలా వ్రాయటం నా అభిరుచని చెప్పాగా...'

'అయితే మీకు హృదయం లేదన్న మాట...' ఆశ్చర్యంతో మధుమూర్తి వంక చూసింది రాధిక.

'అందరూ బాధలతో జీవిస్తుంటే, సమస్యా వలయాల్లో చిక్కుకుంటే, కష్టాలు పడుతుంటే మీరు ఆనందిస్తారన్నమాట, అంటే మీ అభిరుచిలోని ఉద్దేశ్యం...'

'అలా అని ఎందుకనుకోవాలి...'

'కాక మీరు పాఠకులకు అందిస్తున్న సందేశం ఏమిటి? మీ కథల్లో అన్ని జీవితాలు దుఃఖమయమని తెలుపు లేకుండా చెప్తున్నారు. అంటే మీరు పాఠకుల మనస్సులను దుఃఖమయం చేస్తున్నారు.'

'కాదు. నా అభిమతం అది కానేకాదు. మన నిత్యజీవితంలో జరుగుతున్నవే నేను వ్రాస్తున్నాను. వాస్తవికతను వర్ణించిన విస్తారాలలా పాఠకుల ముందుంచటమే నా అభిమతం...ఆశయం కూడాను.'


'కానీ మీరు వ్రాయవలసిందేముంది. అందరికీ తెలియన్దా... కనీసం వూహించలేరా—ఆమాత్రం కష్టాలూ, బాధలూ, సమస్యలూ— ఎత్తిచూపించటం అవసరమే. కానీ అందరూ సుఖాన్నే కోరుకుంటారు గాని, కథల్లోలా దుఃఖాన్ని కాంక్షించరుగా. అనుక్షణం సుఖశాంతులు కావాలనుకుంటున్నవారికి మీ కథలు చదవాల్సిన అవసరముండదు. అయినా కథ అంటే ఏమిటి. పాఠకుల నిత్యజీవితాలకు మీ కథ ఎంతవరకు ఉపయోగపడుతుంది— అన్న ఆలోచన మీకు రాదా! విచారించాల్సినంత అవసరంలేదా? కాలక్షేపంకోసం కథలు చదువుతారా ఎవరైనా? మీ కథవల్ల ప్రతివారికీ ఉపయోగం లేకపోయినా కనీసం ఏ ఒక్కరికైనా ఉపయోగపడేదిలా ఉండాలి. అంటే మీ కథ, సమస్యలకు పరిష్కారంగానూ, బాధలను పోగొట్టేట్లుగానీ, సుఖాన్ని కలుగజేసేదిగానూ, అభిప్రాయాలకు అందేట్లుగానూ మానవత్వంతో ఒక మానవునిగా ప్రవర్తించేలా చేసేదిగానూ వుండాలి. అయితే మీ దుఃఖాంతాలవల్ల యివేవీ ఎవరికీ అబ్బుతాయా. మీ శ్రమ నిరుపయోగమేగా. [illegible]

అందరు సుఖాన్నితప్ప, దుఃఖం కోరుకోరని. మీ కథలలో కష్టాలు, బాధలు, సమస్యలూ తప్ప—సుఖం, ఆనందం, శాంతి లభించవు. కష్టాలు అందరికీ వస్తాయి. బలహీనత అందరిలోనూ వుంటుంది. కష్టాలనెదుర్కొనే మనస్థైర్యం అందరిలోనూ లేకపోవచ్చు...కానీ మీరు మీ కథలచే వాటిని కలుగజేయవచ్చు...అంటే కష్టాలనెదుర్కొనే మనస్థైర్యం, బలహీనతను పోగొట్టుకొనే మార్గం, నిశ్చల మనస్తత్వం. సుఖ — శాంతులతో తమ జీవితాలను ఎలా రూపొందించుకోవాలో చూపిస్తూ, మీ కథలలోని పాత్రలను నడిపిస్తే అవి ఎంతమందికి ఉపయోగిస్తాయో మీరు ఆలోచించలేదా?'

ఒక ప్రవాహంలా మాట్లాడాను మధు. మొదటిసారిగా ఓటమిని అంగీకరించింది— రాధిక.

తరువాత ఒక నెలలో అక్కయ్య వివాహం మధుమూర్తితో జరిగింది...

ఆలోచనల్లోంచి వాస్తవికతలోకి వచ్చిన రాధిక, ఏదో స్ఫురణకు రాగా ఆత్రంగా తన సూట్‌కేసులో అతిభద్రంగా అన్నిటికంటే అడుగున దాచిన చిన్నసైజు ఫోటో ఒకటి తీసి క్షణంసేపు దానివైపు వీక్షించింది... అంతవరకూ ఆమెలో మందంగా వెలుగుతున్నట్లున్న జ్యోతి — ఆ ఫోటోలోని మూర్తి వీక్షణాలవల్ల అత్యంత కాంతివంతంగా ప్రకాశించటం ప్రారంభించింది...



ఆమె హృదయం మూగగా ఆక్రోశిస్తు తోంది... కళ్ళు జ్యోతులయ్యాయి. మనస్సు పూర్ణత్వంతో నిండిపోయింది. శరీరం అదో రకమైన కంపనలనంతో తేలియాడింది. ఆమె అధరాలు కదులుతున్నాయి. వేళ్ళు ఆ ఫోటోని మెల్లమెల్లగా కదుల్చుతూ గుండెదరికి చేరుస్తున్నాయి. ఒక్క క్షణం గడిచేసరికి ఆమెలోని మానసిక — శారీరక కంపనాలు ఉధృతమయ్యాయి.

ఒక్కసారిగా ఆమె ఆ ఫోటోని గుండెలకు గట్టిగా అదుముకొంది...గట్టిగా... మరింత గట్టిగా...ఇంకా గట్టిగా...ఆ ఫోటోతోటి సంబంధం మరింత గట్టిపడింది...

అంతలో ఆమెను సిగ్గు చుట్టుముట్టింది. చెంపలు కెంపులయ్యాయి. కళ్ళు అర్ధ నిమీలితములయ్యాయి. ఫోటోని దిండుపై వుంచి పొలుగా చూస్తూ పడుకొంది. ఆమెలో ఏవో అనుభూతులు చెలరేగాయి. మనస్సులో ఊహా పరంపరలు ఉవ్వెత్తున లేచాయి. హృదయం పరవశత్వంతో పొంగి పొర్లింది. ఆనందం అవధులు దాటింది. మూలమూలల నుండి తరంగాలుగా రాగ ప్రవంతులు ఆమెలో స్పందిస్తున్నాయి. ఏదో అచేతనావస్థలో వున్నట్లుగా వుండిపోయింది. ఆ ఫోటోయే ఆమెకు ఆనందం. దాని తలపే స్వర్గం. అదే ఆమె ఆరాధన— జీవన జ్యోతి. ఏకాంతంగా ఎన్నిసార్లు తిలకించినా ప్రతిసారీ ఆమెకు అపూర్వమైన వింతైన అనుభూతులనూ, ఆనందాన్నీ, పరవశత్వాన్నీ కలిగిస్తూ వుంటుంది.. దాన్ని హృదయానికి హత్తుకుంటూ, ముద్దుల వర్షం కురిపిస్తూ అలా ఎంతసేపు వుండిపోయిందో రాధికకే తెలియదు.

అంతలో ప్రక్కగది నుండి మాటలు వినిపించాయి.

'సరూ! రాధికను శేఖర్‌కిస్తే బాగుంటుంది కదూ!'

'అవునండీ...నాకింతవరకూ ఆ ఊహే తట్టనే లేదు. డాక్టరు అవ్వాలని అనుకుంటోంది కనుక యిద్దరికీ యీడూ—జోడూ బాగుంటుంది...'

'అయితే రాధిక అభిప్రాయం కనుక్కున్నావా?'

'వద్దండీ! ముందు నాన్నగారి అంగీకారం తీసుకొని దాన్నడిగితే బాగుంటుంది. ఏమంటారు...!'

## నిన్నే ప్రేమించా...

'పోనీ—అలాగే చేద్దాం. నేను శేఖర్ అభిప్రాయం కనుక్కుంటాను. ఎలా తోస్తున్న...'

'అడగండి...యీ సంబంధం కుదిరితే ఎంతో అదృష్టవంతులమని చెప్పాలి— రాధిక...హాయిగా యిద్దరం ఒకచోటే వుంటాము. మా వాళ్ళు అంతకంటే యింకేం కోరుకుంటారు...'

సంభాషణ ఆగిపోయింది. అది విన్న రాధిక ఏదో ఆలోచనతో శూన్యంలోకి చూస్తూ వుండిపోయింది—క్షణంపాటు అదే తనమయిన తరువాత.

* * *

జీవితంలో ఏక్షణంలో ఏం జరుగుతుందో అంచనావేయటం, వూహించటం, మానవునకు సాధ్యంకాదు. ఎంతో సరదాగా చిన్నన్నాళ్ళూ గడపాలని వచ్చిన రాధిక దుఃఖాన్నీ, ఆవేదననీ, బాధనూ స్వంతం చేసుకొంది. గడచినవారం రోజులు గుర్తుకు చేసుకొంటే వాటిలో విషాదం, నిర్లిప్తతా శూన్యం తప్ప మరేమీ చోటుచేసుకోలేక పోయాయి—ఆమెలో. ఇలా ఎందుకు జరిగింది? ఏమిటి కారణం? ఎవరు కారకులు? వచ్చిన సమాధానం ఆమెకు బాధ తప్ప సుఖం అందివ్వలేకపోయింది. ఇందుకా తానిక్కడకు వచ్చింది! కేవలం యిది పొందటానికేనా! రాకుండావున్న బాగుండేది. ఏ విధమైన ఆటంకాలు లేకుండా తన అలా ధనతో ఆనందిస్తూ గడపక ఏదో బావు కుండా మనిషై లభ్యమయింది మన క్షోభమే...రావటం తన తప్పే...ఎవరినీ నిందించాల్సిన అవసరంలేదు...ఆమెలో సమస్యలూ, ఆలోచనలూ ఉద్భవించగా మార్గం తెలియని బాటసారిలా కొట్టు మిట్టాడింది.

రోజులాగే నిరుత్సాహంగానే అక్క బావలతో హైదరాబాదు, సికింద్రాబాదు అంతా చూసింది! సరోజ రాలేనటంతో రాధిక—మధూ కలిసి గోల్కొండఖిల్లాకు వెళ్ళారు. దారిలో మధు ఏవో విషయాలు చెప్తున్నా మనసంగావేతి ఆలకించింది. ఒక్కొక్క గదిని గూర్చి వివరిస్తుంటే రాధిక— బావతో కలిసి చివరి అంతస్తు చేరుకొంది. అక్కడినుండి చూస్తుంటే హైదరాబాదంతా బొమ్మరిల్లులా కనిపించింది. ఒక అయిదు నిముషాలు చుట్టూ చూసి ఒక్కసారిగా మధుమూర్తి హృదయంలో తలదాచుకొంది రాధిక.

ఉలిక్కిపడి రాధిక రెండు భుజాలు చేతో పట్టుకొని 'రాధీ! ఏమయింది...' అడిగాడు ఆత్రంగా మధు.

తలెత్తకుండా అతని హృదయాన్ని అంటి పెట్టుకునే 'కళ్ళు తిరుగుతున్నాయి — బావా!' అంది.

'ఆ...అలాగా — అయితే వెళ్దాం పద' అంటూ ఆమెనుమెల్లగా నడిపించుకొంటూ క్రిందకు తీసుకొచ్చాడు... హోటల్లోకి కాఫీ ఇచ్చాడు...ఫరవాలేదనుకొన్న తరువాత కారులో యింటికి వచ్చారు...విషయం విన్న సరోజ రాధికను గేలిచేస్తూ నవ్వింది. మధు కూడా నవ్వాడు.

వారి నవ్వులను భరించలేక పోయినట్లు గదిలోకి పడిన తలుపులు బిగించి దిండులో తల దూర్చి బోరున ఏడ్చింది రాధిక.

భోజనాల దగ్గర తన ప్రయాణం సంగతి చెప్పింది. మొదట ఆశ్చర్యపోయినా తరువాత వాళ్ళేమీ ప్రతిఘటించలేదు యిద్దరూ. అయినా వినక ఆ సాయంత్రం రైలులో యింటికి బైలుదేరింది రాధిక.

* * *

తనకు బావ వ్రాసిన కవరు చదువుతూ కూర్చుంది రాధిక.

'డియర్ రాధీ!

ఇక్కడ అంతా కులాసా. నీవు క్షేమంగా చేరావని తలుస్తాను. మామగారికీ, అత్తగారికీ నా నమస్కారాలు. శేఖర్ యింట్లో అందరూ నిన్ను అడిగినట్లు వ్రాయమన్నారు. మీ అక్కయ్యా, నేను నువ్వింకా కొన్ని రోజులుంటే బాగుండేదని బాధపడ్డాం అనుకున్నాం. అంత త్వరలో అనుకోకుండా ఎందుకు వెళ్ళిపోయావో అర్థం కావటం లేదు...పోనీలే వెళ్ళినా మళ్ళీ అంత త్వరలో కలుసుకునే ఏర్పాటు చేయబోతున్నాం... నీ పరీక్షా ఫలితాలు ఒకటి—రెండు రోజుల్లో వస్తాయట నాకు పార్టీ యివ్వాలన్న సంగతి మరచిపోకు—జ్ఞాపకం వస్తే.

ఇప్పుడు ముఖ్యంగా ఒక విషయం వ్రాస్తున్నాను. శేఖర్ నిన్ను వివాహం చేసుకోవాలన్న కోరికను యీ మధ్యే నాతో తెలిపాడు... నీవు మెడిసిన్ చదవాలను కొంటున్నావు

ఆమెకి నేనూ ఇష్టంలేదేమోనని అనుకొంటూనే పోయా అక్కయ్యా యుద్ధం చేసింది. శేఖర్ ఇంట్లో అందరూ ఒప్పుకొన్నారు. మీ నాన్నగారికి శేఖర్ ఫోన్ చెయ్యమన్నా నేనే ఒక ఉత్తరం వ్రాశాను. దీనితో పాటే అంత ఉంటుంది.

ఇక్కడ శేఖర్ని గురించి ఒక విషయం వ్రాస్తాను. శేఖర్ మెడిసిన్ చదువుతున్నప్పుడు తన సహోద్యోగి లలిత అనే అమ్మాయిని ప్రేమించాడు. ఆమె కూడా ప్రేమించింది. ఆమెతో వివాహానికి శేఖర్ ఇంట్లో అందరూ ఒప్పుకొన్నారు.

కాని దురదృష్టవశాత్తూ ఆమె ఒక రైలు ప్రమాదంలో మరణించింది. అప్పటి నుంచి శేఖర్ అదోలా మారిపోయాడు. మనిషి పిచ్చివాడయ్యాడు...ఆమె ధ్యాసతప్ప మరోధ్యాసేలేదు. మేము ఎంతో బాధపడ్డాం. ఎంత చెప్పినా వినలేదు. ఆ తరువాత వాళ్ళ నాన్నా—అమ్మా ఎన్నో సంబంధాలు తెచ్చారు. కాని వాడు ఒప్పుకోలేదు. అసలు పెళ్ళి మాటే వినుకోనేవాడు. బాధపడుతూ ముఖం పెట్టుకునేవాడు. ఒకతల్లి కడుపున పుట్టకపోయినా మేమిద్దరం అన్నా—తమ్ముళ్ళకంటే మిన్నగా పెరిగాం. వాడు బాధపడుతూవుంటే నేను చూడలేకపోయే వాడిని. కాని ఏంచేయను. పెళ్ళి అనగానే తప్పించుకొని పోయేవాడు. ఇలాగే యిన్ని రోజులు గడిచిపోయాయి.

కాని నిన్ను చూడటంతో నిన్ను వివాహ మాడతానని చెప్పాడు, నువ్వు నచ్చిన తర్వాత తానే స్వయంగా. ఇన్నాళ్ళకి వాడు పెళ్ళిచేసుకొంటానంటే ఎంత ఆనంద పడ్డానో — ఆ తరువాత నిక్కుటంగా నిన్నే వరించాననేసరికి పొంగాను. లలిత యొక్క రూపురేఖలు నీలో వున్నాయని చెప్పాడు. కనుక నీవు నీ అభిప్రాయాన్ని మీ నాన్నగారికి తెలిపితే సంతోషిస్తాము.

ఏ సంకోచం పెట్టుకోకుండా ఈ వివాహానికి ఒప్పుకొంటావని నమ్ముతున్నాము.

వెంటనే లెటరు వ్రాయి.

ఇట్లు నీ బావ—మధు.'

చదవటం పూర్తిచేసిన రాధికకు తండ్రి కేక వినిపించగానే వెళ్ళింది.

'కాని ఉత్తరం అందిందికదమ్మా!' అడిగాడు.

'నీ అభిప్రాయం చెప్పమ్మా...'.

తండ్రిగారి [illegible] నిల్చుంది రాధిక.

'నాన్నిల్లా మాటగా అడగటమేమి టండి. చిన్నపిల్ల...పెద్దలతో ఏం చెబు తుంది. అయినా జాన్నడిగేదేమిటి. మంచి సంబంధం' అన్నివిధాలా యోగ్యమైంది. అనుకోకుండా కలిసి వచ్చింది. వెంటనే హైదరాబాదుపోయి అల్లుడితో మాట్లాడి లగ్నం పెట్టించండి...' అని తల్లి అంటుంటే కోరకంట చూసింది. రాధిక.

'నువ్వుండు నీకేం తెలియదు. మన కాలంకాదు ఏదోవిధంగా చేయటానికి. దాని ఇష్టంలేకపోతే చేసిన తరువాత ఎందుకు బాధపడాలి' అని తనవంక తిరిగి 'చెప్పమ్మా! నీ అభిప్రాయం' అన్నాడు. అమ్మ ఏదో అనబోతుంటే చేతో వారించాడు...

'నన్ను ఆలోచించుకోనీండి నాన్నా...'

'ఆలోచించుకొనే చెప్పమ్మా. అన్ని విధాలా మనకింత తగిన సంబంధం. నే వెతికి తెచ్చినా యింతకంటే ఎక్కువ సంబంధమేమి తీసుకు రాలేను. బాగా ఆలోచించుకో...'

వెనుతిరిగి తన గదిలోకి అడుగులు వేసింది. అమ్మ ఏదో అనటం, నాన్న దానికి సమాధానం చెప్పటం విన్నా అంత యిష్టంగా పట్టించుకోలేదు. కిటికీ గుండా బైటకు చూస్తూ ఆలోచనల్లో మునిగి పోయింది రాధిక.

* * *


'టెలిగ్రాం' అన్న అరుపు కేకతో కబుర్లు చెప్పుకొంటున్న సరోజ — మధు ఒక్క అంగలో గుమ్మాన్ని చేరుకొన్నారు. సంతకం తీసుకొని ఆత్రంగా చదివి శిలా ప్రతిమయ్యాడు మధు. భర్త వాలకం గాభరాగా 'ఏమయిందండీ' అనడిగింది సరోజ.

చెప్పలేక చాలా సేపు బాధపడి, చివరికి 'రాధిక ఆత్మహత్య చేసుకుందిట, వెంటనే బయలుదేరి రమ్మని మీ నాన్నగారు వ్రాశారు.' అన్నాడు.

గుండెలు కొట్టుకొంటూ బావురుమంది సరోజ. ఆమెను కొంత శాంతింపజేసి చేతి కందిన గుడ్డలు సూట్‌కేసులో పెట్టి సరోజతో కారులో బయలుదేరాడు మధు. దారి పొడుగునా ఏడుస్తూనే వున్నది సరోజ. యింటికి చేరుకొన్న తరువాత శవాన్ని చూసి పడి విపరీతంగా ఏడ్చింది — గుండె పగిలేలా... మధుకు కన్నీరాగలా...

చేయవలసిన అంత్యక్రియలు జరిపిన తరువాత తిరిగి వస్తూ రాధిక ఆత్మహత్యకు కారణం గూర్చి ఆలోచించాడు. కాని ఎంతకూ అర్థంకాలేదు. సమాధానము దొరకలేదు.

మరొక్క రోజుకంటే అక్కడ వుండలేక తిరిగి సికింద్రాబాదు వచ్చేశాడు. తలుపు తీసేసరికి కవరొకటి కనిపించింది. చేతో తీసుకొని దస్తూరి చూశాడు, రాధికది. ఆశ్చర్యంతో — వేగంగా కొట్టుకొంటున్న గుండెని అదుపులో పెట్టుకొంటూ, ఆత్రు




"పరస్త్రీలను కన్నెత్తి కూడా చూడవోయ్ శిష్యా!"

**ఆతో నిన్నే అడిగాను**

'ప్రియమైన మధూ!

పేరుతో సంబోధిస్తూ వ్రాస్తున్నానని కోపగించుకోకు బావా! అలా...మ...ధూ... అని నోరారా పిలవాలని. అలా సంబోధిస్తూనే వుత్తరాలు వ్రాయాలని, ఎన్నో సార్లు అనుకొన్నాను. ఎన్నో కలలుకన్నాను. కానీ, వ్రాయలేక పోయాను. అది నా చుట్టూ వున్న సంఘాన్ని చూసేగాని మరే భయం వల్లా కాదు. కానీ, ఇవాళ మటుకు ఎంతో ధైర్యంతో వ్రాస్తున్నాను...క్షమించు.

అసలీ వుత్తరం ఎలా వ్రాయాలో, ఎలా పూర్తిచేయాలాని మధ్యాహ్నం నుండీ ఆలోచిస్తూనే వున్నాను. చివరకు ఏలాగయితేనేం నా జీవితంలోని ఆఖరు వుత్తరం. నిన్నా పేరుతో పిలుచుకొని ఆనందిస్తూ యింతవరకు కన్న కలలను ఈ వుత్తరం ద్వారా తీర్చుకొంటూ, నాలో యింతకాలం అణిగి—మణిగివున్న భావాల్నీ, ఆవేదననూ, నాలో పొంగిపొరలుతున్న ప్రేమామృతాన్నీ వ్రాస్తున్నాను. ఈ వుత్తరం నీ వొక్కడవే చదవాలి, చదివిన తరువాత నామరూపాలు లేకుండాచేయి. యిది నా చివరి కోరిక.

ప్రేమను గూర్చి కథలలో చదవడం, నా కథలలో వ్రాసుకోవటం తప్ప నా నిత్య జీవితంలో సంవత్సరం క్రితం వరకూ ప్రేమను పొందలేదు. అనుభవించలేదు—సంవత్సరం క్రితంవరకూ.

తరచు[illegible] నా కథలలో ప్రేమను గూర్చి వ్రాస్తుండేదానిని. అయితే నా కథలన్నీ దుఃఖాంతాలే. ఏదో అభిరుచిగా పెట్టుకొని వ్రాసేదాన్ని తప్ప ఎప్పుడూ సూటిగా ఆలోచించలేదు. నేను వ్రాసే సంఘటనలే ఎప్పుడైనా నా జీవితంలోకూడా వస్తేనేనా సమయంలో ఎలాంటి పరిస్థితిలో వుంటాను! నా మనోస్థితి ఎలా వుంటుంది! నా అంతరంగిక సంఘర్షణ ఎలా వుంటుంది! నా ఆశయాలు—భావాలూ ఎలాంటి చిక్కుల్లో యిరుక్కుంటాయి, నేను వెదకబోయే సత్యమేమిటి అసలు నా జీవితం ఏ రకంగా రూపొందుతుంది—అని కనీసం ఏ ఒక్కసారైనా వెనుదిరిగి ఆలోచించుకోలేదు.

# నిన్నే ప్రేమించా...

అక్కయ్యా వ్రాయవద్దని ఎంతపోరినా వినిపించుకోలేదు.

మా యింటికి పెళ్ళిచూపులకి వొచ్చినపుడు నాకు హృదయం లేదన్నావు గుర్తుందా! నిజంగా నా హృదయం ఆక్షణంవరకూ చలనరహితంగానే వుంది, ఎలాంటి స్పందనలూ లేవు. నువ్వన్నట్లు హృదయం లేకుండానే అప్పట్లో అలా ట్రాజెడీలు వ్రాయగలిగాను, కాని తరువాత వ్రాయలేకపోయాను.

ఏ ప్రేమను కథావస్తువుగా తీసుకొని నా కథలలో ఎన్ని పాత్రలను దుఃఖమయంచేశానో—నేనే ఒక సంవత్సరం నుండీ ఆ ప్రేమలోనే కరిగిపోయాను. పైకి చెప్పుకోనూ వలనుకాక లోన దాచుకో సాధ్యంకాక నాలో నేను యింత కాలం కుమిలిపోయాను. పతనమయ్యాను కానీ, ఇవాళ వ్రాయగలుగుతున్నాను.

నేనూ ప్రేమించాను—బావా. ప్రేమించాను!

ఎవరినో కాదు?

నిన్నే!...

నిన్నే బావా— నేను ప్రేమించింది!!

నిన్నే—ప్రేమించా!!!

నిన్నే...

ఆశ్చర్యంతో శిలాప్రతిమయ్యాడు మధుమూర్తి. కలో, నిజమో అర్థంకాలేదు. నమ్మ శక్యం కాలేదు. కొన్ని క్షణాల వరకు తేరుకోలేక పోయాడు.

'ఆశ్చర్యపోతున్నావు — కదూ — బావా! నమ్మలేవేమో కూడా. నువ్వేమిటి యీ విశాలవిశ్వంలో కనీసం ఒక్కరైనా నమ్మరు. విని ఆశ్చర్యపోనివారు కూడా అగుపించరు. ఎలా నమ్ముతారు...నా పిచ్చిగాని! వివాహితుడైన వ్యక్తిని ఏ ఆడది ప్రేమిస్తుంది? మచ్చుకు చూద్దామన్నా కనుపించదు. కానీ... నేను ప్రేమించాను. వివాహితుడైన వ్యక్తినే ప్రేమించాను. అందునా నా స్వంత బావనే ప్రేమించాను. రక్తం పంచుకు పుట్టిన అక్కయ్య, నన్ను ప్రాణప్రదంగా ప్రేమించే అక్కయ్య భర్తనే ప్రేమించాను.

అందుకే తీర్చి గోరు వాక్యం తెలియవచ్చినా నీవూ చెప్పుకోలేకపోయాను. అక్కయ్య అసలే అంగీకరించదు. భర్త తన సర్వస్వం అయి వుండాలని కోరుకొంటుంది గాని మరొకరు ప్రేమిస్తే, ఆ హృదయంలో మరొకరు చోటు చేసుకోవాలని ప్రయత్నిస్తే ఏ స్త్రీ వొప్పుకుంటుంది. నేనూ వొప్పుకోలేనమ్మా. కాని ప్రేమించటం ప్రకృతి ధర్మం. ఎంతవద్దనుకొన్నా ఏదో ఒకనాడు సంభవించకపోదు. చుట్టూ వలయం గీసి అందులో యిముడ్చుకోలేదు. ఏ క్షణాన నిన్ను మా యింట్లో చూశానో, నీతో మాట్లాడానో, ఆ క్షణం నుండీ నిన్ను ప్రేమించాను. నిన్ను గుర్తుకు తెచ్చుకోని క్షణమంటూ, నీ తలపులేని రోజంటూ లేదు. రోజులో చాలా భాగం నీ ఫోటో చూస్తూ గడిపేదాన్ని. వీక్షణలోని క్రొత్త ఆనందాన్ని చవి చూస్తూ వుండేదాన్ని. ఫోటోలోని నీ మూర్తిని చూసి, దృష్టిలో పెట్టుకొని ఎప్పుడూ ఏదో వూహిస్తూ కలలుకంటూ వుండేదాన్ని, అప్పట్లో అదే నా బ్రతుకయింది.

మరినా, నీ ఫోటో నాకెలా లభ్యమయిందో చెప్పలేదు. నువ్వు వివాహమయిన తరువాత మూడు నిద్రలకొచ్చినప్పుడు నీ జేబులో నుండి తస్కరించాను. యిప్పుడు దీనితో జతచేస్తున్నాను...'

క్రింద పారవేసిన కవరులో నుండి ఆ ఫోటో తీసి వెనక్కి త్రిప్పాడు.

'బావ — నా ఆరాధ్య దైవం. జీవన జ్యోతి—రాధిక' అని వుంది.

మళ్ళీ వుత్తర పఠనంలో మునిగి పోయాడు మధు.

'అసలు నీ వివాహం అక్కయ్యతో కాకూడదని భగవంతుణ్ణి ప్రార్థించాను. పెళ్ళిళ్ళు స్వర్గలోకంలో అవుతాయని అన్నట్లు నేనేం చేయగలను. నాకేం శక్తి వుంది. ఎలా ఆపగలను — ఎంత ప్రార్థించినా. ఎంతగా కోరుకున్నా — అందుకే ఏదీ ఆగలేదు. అక్కయ్యతో నీ వివాహం జరిగి పోయింది. నా దురదృష్టానికి నేను బాధ పడ్డాను గానీ నాలో అసూయా క్రోధాలకు తావు చేసుకోలేదు. లోకం దృష్టిలో నిన్ను అక్కయ్యకు పెళ్ళాడావు, కానీ నా అంత